18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 25 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

## వైభవంగా హంస యాళీ వాహన సేవలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలల్లో హంసయాళీ వాహన సేవ సోమవారం అత్యంత వేడుకగా వైభవంగా జరిగింది. హంస వాహనంపై సర్వేశ్వరుని దర్శించుకుని భక్తులు కర్పూర నీరాజనాలు పట్టి మొక్కులు చెల్లించారు. మహా శివ రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం హంస యాళి వాహన సేవ చేపట్టారు. శ్రీకాళహస్తి ఆలయంలో అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు దివ్య అలంకారాలు చేసి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు. స్వామివారిని హంస వాహనంపై, అమ్మ వారిని యాళీవాహనంపై కొలువు తీర్చి విశేష హారతులు సమర్పించారు. అనంతరం నాలుగు

మిగతా 8లో

## మత్స్యశాఖలో చెదపురుగులు
# గుత్తేదారుతో కుమ్మక్కు..!



### పేదలకు పంగనామాలు
### లక్షల్లో లెక్క.. వేలల్లో పిల్లలు
### లెక్కించడంతో వెలుగులోకి

**గూడూరు, మేజర్‌న్యూస్:** పేదలకు సేవ.. నిరుపేద హరిజన, గిరిజన బహుజనులకు ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థికసాయం గద్దల్లా తన్నుకు పోతున్న వైనం ఇటీవల బట్ట బయలైంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరువుల సహకార సంఘాలకు ఉచితంగా చేప పిల్లలను సరఫరా చేస్తుంది. వారం రోజులుగా డివిజన్ పరిధిలోని పలు చెరువులకు చేప పిల్లలను సరఫరా చేశారు. మార్కెట్‌లో నిర్ణీత సైజులో ఉన్న పిల్ల రూ.5లు వరకు ధర ఉంటే 2.12 రూపాయలకు సరఫరా చేస్తామని అంగీకారం పత్రం ఇచ్చి మత్స్యకార సంఘాలను మోసం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. డివిజన్ పరిధిలోని 118 చెరువులకు దాదాపు 40లక్షల చేప పిల్లలు సరఫరాకు గుత్తేదారు అనుమతి పొందినట్లు తెల్సింది. ఇందులో ఒక్క కోట మండలం కొత్తపాళెం పెనకమ్మ చెరువు ఒక్కదానికే 12లక్షల చేపపిల్లలు కావడం విశేషం. ఈ సరఫరాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మత్స్య శాఖ పరిపాలనాధికారి

మిగతా 2లో

### వెన్న ముద్ద కృష్ణుడి అలంకారంలో
## కల్యాణ శ్రీనివాసుడి వైభవం..!

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 7 గంటలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి చంద్రప్రభ వాహనంపై వెన్న ముద్ద కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. వాహన సేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను నివారిస్తుంది. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్‌హాల్‌లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డీఆర్ఓ మోహన్‌కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టరులు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరిత గతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 241 అర్జీలు

### జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమ స్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివి జన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తహసీ ల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారు ల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, రోజ్ మాడ్, శివశంకర్ నాయక్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల

మిగతా 2లో



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 241 అర్జీలు

(మొదటిపేజీ తరువాయి)

నుండి వచ్చి న అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమో దుతో అర్జీదారులకు రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -164, ఎంప్లాయిమెంట్-1, పోలీస్ -7, సివిల్ సప్లై- 4, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్-10, స్కూల్ ఎడ్యుకేషన్-4, సర్ఫ్-2, పశుసంవర్ధక శాఖ -2, హయ్యర్ ఎడ్యుకేషన్-1, రూరల్ డెవలప్మెంట్-6, సర్వే అండ్ ల్యాండ్స్-7, ఆర్డబ్ల్యుఎస్-5, పంచాయతీరాజ్ -7, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్-1, ఎస్సి కార్పొరేషన్-1, మెడికల్ ఎడ్యుకేషన్ -2, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ - 2, నేషనల్ హైవే -1, గిరిజన సంక్షేమ శాఖ - 8, హౌసింగ్ -1, అటవీ శాఖ-1, ఐసిడిఎస్-1, కార్మిక సంక్షేమ శాఖ-1, ఆర్ అండ్ బి-1, ఎస్.వి. మెడికల్ కాలేజీ -1 వెరసి మొత్తం 241 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## అడవికి నిప్పు.. మానవాళికి ముప్పు

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా డీఎఫ్ఓ ఎస్.భరణి ఆదేశానుసారం, పలమనేరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు రేంజర్ ఆర్. నారాయణ ఆధ్వర్యంలో, పి.యన్.డి నార్త్ బీట్ బీట్ ఆఫీసర్ పి.శేఖర్ సమక్షంలో చిన్నశామ, ఎర్రినాగేపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల యందు అటవీ సమీప గ్రామాలలో అడవికి నిప్పు



మానవాళికి ముప్పు, వన్యప్రాణుల సంరక్షణపై నవ్య ఫోక్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం జానపద గీతాలు ద్వారా మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు చెట్ల యొక్క ఆవశ్యకత అడవికి నిప్పు పెట్టడం వల్ల జరిగే అనర్థాలు వంటి అంశాల గురించి చక్కగా తెలియజేయడం జరిగింది. అలాగే ఏనుగుల బారిన పడకుండా ఎలారక్షణ పొందాలి తగిన జాగ్రత్తల గురించి చెబుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పి శేఖర్ హాజరయ్యారు.

## ప్రతిరైతు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోండి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రతిరైతు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని



మండల వ్యవసాయ శాఖ అధికారిణి విజయలక్ష్మి తెలియజేశారు. సోమవారంఓజిలి మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించి వారికి అవగాహన కార్యక్రమం కల్పించారు. ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయడంతో పాటు అర్హులైన రైతులం దరికీ ప్రభుత్వ పథకాలను అందించే విధంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఫార్మర్ పోస్టర్ రిజిస్ట్రేషన్ ప్రారం భించడం జరిగిందన్నారు. ఈ విధానం ద్వారా ప్రతి రైతుకు 11 అంకెలతో కూడిన విశిష్ట గుర్తింపు నంబర్ ను కేటాయించడం జరుగుతుందన్నారు. మండలం లోని ప్రతి రైతు మీ యొక్క రైతు సేవా కేంద్రం వద్ద రైతు గుర్తింపు కార్డు కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసులుబాటు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులుకు మాత్రమే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నగదు జమకావడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు, 1బి, ఆధార్కు అనుసం ధానమైన మొబైల్ నెంబర్ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఓజిలి విఆర్ఓ వెంకటేశ్వరరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థుల ప్రభంజనం

**రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిన మామిడి జాన్వి**

**జాన్విని అభినందించిన ప్రిన్సిపాల్ సిస్టర్ రజులిన్**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఆదిత్య లెర్న్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శ్రీ కాళహస్తీశ్వరలో రోటరీ క్లబ్ నందు ఆదివారం రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ అబాకస్ పోటీల్లో నాయుడుపేట పట్టణంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 180 మంది విద్యార్థులు పాల్గొన్న రాష్ట్రస్థాయి




అబాకస్ జూనియర్ లెవెల్ 2 పోటీల్లో సెయింట్ మేరీ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్న మామిడి జాన్వి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి మెమెంటో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.మ్యాథమెటిక్స్ విభాగంలో షార్ట్ కట్ మెథడ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు సెంట్ మేరీస్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ రజులిన్ తెలిపారు.తమ పాఠశాలలో క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్ల జాన్వి స్టేట్ లెవెల్ లో ప్రతిభ కనబరిచిందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బందిని సిస్టర్ రజులిన్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ తమ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని ఆమె ఆకాంక్షించారు.

# మత్స్యశాఖలో చెద పురుగులు.. గుత్తేదారుతో కుమ్మక్కు..!

(మొదటిపేజీ తరువాయి)

నుంచి కింది స్థాయి అధికారుల వరకు ఈ తంతులో భాగస్వాములే అన్నట్లు మత్స్యకార సంఘాలు ఆరోపణలు చేస్తున్నారు. ఇటీవల సాగిన సరఫరా కార్యక్రమంలో ప్రజా సంఘాలు, మత్స్యశాఖ అధికారులు, మత్స్యకార సంఘాలు ప్రజా ప్రతినిధులు అందరూ ఉన్నా గుత్తేదారు మోసం ఎవ్వరూ పసిగట్ట లేక పోయారా.. సంబందిత శాఖ అధికారులు మసి పూసి మారేడు కాయ.. అమ్ముదు పోయారా తేలాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేప పిల్లల సరఫరాకు టెండర్లు పిలిచి గుత్తేదారును ఖరారు చేసినట్లు తెల్సింది. ప్రభుత్వం విధించిన నిబంధనల్లో చేప పిల్లల సైజు నుంచి సరఫరా చేయాల్సిన సమయం వరకు అన్నీ ఉన్నా అవి అన్నీ కట్ట గట్టి పక్కన పడేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. వర్షాలు ముగిసి చెరువులు నిండు కుండల్లా ఉన్న సమయం (నవంబర్..డిసెంబర్)లో చేప పిల్లలను సరఫా చేయాల్సి ఉంటుందని తెల్సింది. ఆ సమయంలో పిల్లలను వదలడం వలన తిరిగి వర్షాలు కురిసే సమయానికి చేపలు ఎదుగదలను బట్టి మత్స్యకార సంఘాల సభ్యులకు ఆదాయ వనరుగా మారుతుందని తెల్సింది. దీనికితోడు పనులు పూర్తైన తర్వాత నిరుపేద మత్స్యకారులకు జీవన భృతి కల్పించే లక్ష్యంతో సకాలంలో పిల్లలు సరఫరా చేయాల్సి ఉందని ఆ శాఖ సిబ్బంది పేర్కొంటున్నారు. అయితే పంటలు పూర్తై చెరువుల్లో నీళ్లు అన్నీ అయిపోతున్న సమయంలో గుత్తేదారు పిల్లలు సరఫరా చేయడం కేవలం వారికి ఆదాయ వనరుగానే ఉందన్న విమర్శలు ఉన్నాయి. ఇపుడు సరఫరా చేసినా నిర్ణయించిన లెక్కల్లో చేప పిల్లలు సరఫరా చేయలేదన్న విమర్శలు వస్తున్నాయి. డివిజన్ పరిధిలోని గూడూరు రావి చెరువు నుంచి ముత్యాలపాడు, కడివేడు, ఊనుగుంటపాళెం, ఏరూరు రిజర్వాయర్, తిక్కవరం, చిల్లకూరు, మల్లాం చెరువు తదితర ప్రధాన చెరువులకు లక్షలాది చేప పిల్లలు సరఫరా చేసేందుకు కైకలూరుకు చెందిన గుత్తేదారు ప్రభుత్వం వద్ద అనుమతి పొందారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా సమయానికి సరఫరా చేయలేక పోగా ఆలస్యంగా చేసినా లెక్కలు తప్పి మత్స్యకార సంఘాలకు కుచ్చు టోపి పెట్టారన్న ఆరోపణలు వస్తున్నాయి. డివిజన్ పరిధిలో దాదాపు 118 మత్సకార సహకార సంఘాలకు చెందిన చెరువులకు సరఫరా చేశారు. మొదటి రోజే చిల్లకూరు మండలంలో ముత్యాపాడు చెరువులో చేపలు వదిలే సమయంలో అక్కడ మత్స్యకార సంఘాల సభ్యులు కొన్ని ట్యాంకులలో పిల్లలను లెక్కించడంతో మోసం బయట పడింది. అక్కడ సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులు ఆందోళన చేయడంతో దిగి వచ్చిన గుత్తేదారు తగ్గిన చేప పిల్లలను మరలా తెచ్చి వదిలిపెడతామని చెప్పడంతో ఆందోళన విరమించారు. అయితే దీనిపై మత్స్యశాఖ అధికారులు గుత్తేదారును తీవ్రంగా హెచ్చరించినట్లు తెల్సింది. అయితే ఆ సంఘటన జరిగిన తర్వాత కూడ అదే విదమైన ట్యాంకులలో తీసుకొచ్చిన పిల్లలు యధా విధిగా వదిలి వెళ్లి పోవడం విశేషం. గుత్తదారు చేప పిల్లలు తీసుకొచ్చిన ట్యాంకుల సామర్థ్యం 500 లీటర్ల ఉంటుందని దానిలో పది వేల పిల్లలు లెక్క చెపుతుంటే ఆ సామర్థ్యంతో ఆ ట్యాంకుల్లో తీసుకురావడం కష్టమని చేపలు సాగు చేసే కొందరు రైతులు పేర్కొంటున్నారు. నాలుగు అంగుళాల సైజు పిల్లలు ఆ ట్యాంకులలో మూడు నుంచి నాలుగు వేల పిల్లలు మాత్రమే పడతాయని పేర్కొంటున్నారు. ఈ విధంగా చేసుకుంటే గుత్తేదారు లారీకి పది ట్యాంకుల్లో ఒక లక్ష పిల్లల వంతున సరఫరా చేసిన 40 లక్షల పిల్లల్లో కేవలం సగం కూడ ఉండవని చేపల సాగు చేసే రైతులు పేర్కొంటున్నారు. ఆ ట్యాంకుల్లో సగం పిల్లలు అపుడే పుట్టిన పిల్లలు కూడ ఉన్నట్లు మత్స్యకారులు పేర్కొంటున్నారు. ఆ పిల్లలు కూడ గుత్తేదారు చెప్పిన సంఖ్యలో లెక్కించిన సమయంలో లేకపోవడం విశేషం. నీళ్లలో వదిలేస్తే తర్వాత ఏమి చేయలేరులే అన్నట్లు గుత్తేదారు, మత్స్యశాఖ అధికారులు ఒకరితో మరొకరు కుమ్మక్కై మత్స్యకారులను మోసం చేస్తున్నారు. గుత్తేదారు టెండరు ఖరారు నుంచి సరఫరా వరకు మత్స్యశాఖ అధికారులు కుమ్మక్కు అవుతారాని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని పేర్కొంటున్న మత్స్యశాక అధికారులు మత్స్యకారుల నుంచి కిస్తీ రూపంలో లక్షలాది రూపాయలు కట్టించుకోవడం కొస మెరుపు. వాస్తవంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60(36-24) శాతం భరిస్తుండగా మిగిలిన 40 శాతం మత్స్యకారులు కిస్తీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ విషయంలో మత్స్యకార సంఘాలు, ప్రజా సంఘాలు మీన మేషాలు లెక్కిస్తున్నాయి. పేద మత్స్యకారులకు ప్రభుత్వం రాయతీపై సరఫరా చేస్తున్న చేప పిల్లల వ్యవహారంలో చోటు చేసుకుంటున్న అవకతవకలపై ఉన్నతాధికారులు విచారణ చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చేప పిల్లల సరఫరాపై మత్స్యశాఖ అధికారులను వివరణ కోరగా ముత్యాలపాడు చెరువులో లెక్కించగా తక్కువ వచ్చింది వాస్తవమేనని పేర్కొన్నారు. అయితే మిగిలిన చెరువుల్లో లెక్కించ లేదని పూర్తి స్థాయిలో సరఫరా చేశారని పేర్కొనడం విశేషం.

## చెరువులో పడిన మహిళ మృతి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** చెరువులో పడి మృతి చెందిన సంఘటన రూరల్ మండలంలోని జల్లి పేట గ్రామం వద్ద చోటుచేసుకుంది. సీఐ నరసింహ రాజు కథనం మేరకు వివరాలు ఇలా... జగన్నాథం భార్య కోమల వయసు (27) సంవత్సరాలు భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలు రావడం వలన ఆమె చెరువులో పడి మృతి చెందిందని వారి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన చెరువు వద్దకు వెళ్లి మృతి చెందిన ఆమెను బయటకు తీయడం జరిగింది.



పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గజ వాహనంపై శ్రీపల్లి కొండేశ్వర స్వామి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటుపల్లిలో సర్వమంగళ సమేత పల్లికొండేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీపల్లి కొండేశ్వరస్వామి గజవాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఏడవ రోజైన సోమవారం ఉదయం 5 గంటలకు యాగశాల పూజ, 10 గంటలకు శ్రీ పార్వతీ, పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు అభిషేకం, సాయంత్రం 4 గంటలకు యాగశాల పూజ, పూర్ణాహుతి క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా జరిపారు. ఆలయంలో స్వయంభు వెలసిన వాల్మీకేశ్వర స్వామికి, మరగదాంబిగా అమ్మవారికి, దాంపత్య దక్షిణామూర్తికి, శ్రీపల్లి కొండేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక ప్రత్యేక అభిషేక పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం 7 గంటలకు గజ వాహనంపై శ్రీ పరమేశ్వరుని, పల్లకి వాహనంలో పార్వతీదేవిని అధీష్టించి పరిమళాలు వెదజల్లే పుష్పాలు, స్వర్ణ ఖచిత ఆభరణాలతో అందంగా అలంకరించి విశేష పూజలు చేసి, వివిధ రకాల హారతులు సమర్పించారు. రాత్రి 8గంటలకు వేదమంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాలు, కోలాట భజనలు భాణాసంచా శబ్దాల నడుమ గజ వాహన సేవలో స్వామి, అమ్మవారు భక్తులను కటాక్షించారు. ఈ ఊరేగింపులో భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. అధికార నంది వాహన సేవ ఉభయదారుగా కారణికి చెందిన బి.మాధవి డిల్లీ బాబు, జేబిఆర్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ బి.మునిరత్నం కుటుంబ సభ్యులు వ్యవహరించారు.గ్రామోత్సవంలో కోలాట భజనలు, ఆలయ మండపంలో చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంటుంది. ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాలంకరణలు, దేవతా మూర్తుల విద్యుత్ కటౌట్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ లత, సిబ్బంది పర్యవేక్షించారు.

# ఎంపీడీఓ బాధ్యతలు స్వీకరణ

**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడు ఎంపీడీఓగా ఏఓ సిహెచ్ శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. శనివారం వరకు ఎంపీడీఓగా కొనసాగిన అన్నపూర్ణ రావు బదలి కాగా సోమవారం ఏవో సిహెచ్ శ్రీనివాసులు ఎంపీడీవో బాధ్యతలను అప్పగిస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. నూతన ఎంపీడీఓకు ఈఓపిఆర్‌డి ఉమామహేశ్వర రావు, ఆర్డబ్ల్యూసీ ఏఈ సుమాంజలి, పిఆర్ ఏఈ కిరణ్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా పని చేస్తానన్నారు.



# వాహనాలు తనిఖీ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు ఎస్ఐ చిన్న బలరామయ్య సోమవారం మండలంలోని యాకశిరి చెంగాళమ్మమాను సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిం చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి గా హెల్మెట్,కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ఆటోవాలాలు మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, లెక్కకు మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తప్పవన్నారు. వాహనాలకు సంబంధించి తీసుకోవాలని ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా విధించారు. ఆయనవెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుండి పార్టీ శ్రేణులు నాయకులు సమన్వయంతో కృషి చేయాలని తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిల్లకూరు(పోటుపాళెం) కూడలి వద్ద నాయకులు, కార్యకర్త లు స్వాగతం పలికి పట్టణ పుర వీధులలో బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గూడూరు పట్టణం ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో నియోజకవర్గం పార్టీ క్రియాశీలక సభ్యులతో సమావేశాన్ని నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో పాల్గొని జరగనున్న అన్ని ఎన్నికల్లోను పార్టీ అభ్యర్థులను పోటీ చేయించి పార్టీ సత్తాను చాటాలన్నారు. ఈ సమావేశంలో ఇంకా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, గూడూరు పట్టణ బిజెపి అధ్యక్షులు దయాకర్, జిల్లా మహిళా నాయకురాలు బిందు రెడ్డిలు క్రియాశీలక సభ్యులకు పార్టీ అభివృద్ధిపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, సీనియర్ నాయకులు కోటారెడ్డి, జి శ్రీనివాసరావు, సురేష్ బాబు, నరేంద్ర, బాలకృష్ణ, నిరంజన్, భార్గవ్, ప్రేమ్ సుందర్ పాల్గొన్నారు.



# రైతులకు విశిష్ట గుర్తింపు నమోదు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమూరు, వాకాడు-1 సచివాలయముల నందు సోమవారం వ్యవసాయ శాఖ, రెవెన్యూ వారి సహకారంతో రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు నమోదు కార్యక్రమం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి దీప తెలిపారు. క్లస్టరు స్థాయిలో రైతులకు రిజి స్ట్రేషన్ ప్రక్రియ చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో గ్రామవ్యవసాయ సహాయకులు లక్ష్మయ్య, సుబ్రహ్మణ్యం, విఆర్ఓ నెల్సన్, హరిబాబు, రైతులు పాలొన్నారు. మండల వ్యవసాయ అధికారిణి దీప మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకుని విశిష్టగుర్తింపు సంఖ్య పొందాలన్నారు.



# ఆక్రమణకు గురైన ఎస్సీ ఎస్టీ భూములను కాపాడండి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎంఆర్ ఓ కార్యాలయం నందు సోమవారం ఎంఆర్ఓ రాము, ఎంపీడీఓ లీల మధురి అధ్యక్షతన మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మానిటరింగ్ కమిటీ ఉపాధ్యక్షులు కంగా నెల్లూరు రమణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆక్రమణకు గురైన ఎస్సీ ఎస్టీ భూములను కాపాడి వాటిని తిరిగి లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. అంబేద్కర్ భవనం ఆవరణంలోని రూములకు సంబంధించి అద్దెను ఎవరికి ఇస్తున్నారు, ఎంత ఇస్తున్నారు ఆ డబ్బును దేనికి ఖర్చు పెడుతున్నారు తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో మోనిటరింగ్ కమిటీ అధ్యక్షుడు రామయ్య ఎం ఆర్ పి ఎస్ నరసింహులు పాముల హరి వనమల దీన్ని ముని గూడూరు పల్లి రాజా పాల్గొన్నారు.



# సాగు నీటి వనరుల మరమ్మతులకు ఎఫ్‌డిఆర్ నిధులు

## 16.23 కోట్ల రూపాయలు... రైతు ప్రభుత్వం

## ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని సాగునీటి వనరుల మరమ్మతులకు ప్రభుత్వం 16.23 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి పారుదల వ్యవస్థలు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు కుదేలైనట్లు పేర్కొన్నారు. చెరువులు, సాగు నీటి కాలువలు, సొన కాలువలు ఎక్కడివక్కడ ధ్వంసం భారీ నషం జరిగినట్లు కేంద్ర సంస్థల దర్యాప్తులో తేటతెల్లం అయిందన్నారు. నష్టాన్ని పూరించే లక్ష్యంతో ప్రభుత్వం మరమ్మతులకు భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతు ప్రభుత్వమైన తెలుగుదేశం ప్రభుత్వం వారి మేలు కోసమే కృషి చేస్తుందని దీంతో రుజువైందన్నారు. రైతు నష్ట పోకూడదన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పంటలకు మద్దతు ధర కల్పించడంలో కూడ ఎక్కడా రాజీ పడే పరిస్థితి ఉండదని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న చెరువులు, సొన కాలువల మరమ్మత్తులు దాదాపుగా 200 పనులకు ఎఫ్‌డిఆర్(ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్) కింద నిధులు 16 కోట్ల 23లక్షల 56వేల రూపాయలు మంజూరైనట్లు శాసన సభ్యులు తెలిపారు. గూడూరు మండలం పరిధిలో 22 పనులకు రూ.2కోట్ల, చిల్లకూరు మండలం పరిధిలో 62పనులకు రూ.3.98కోట్లు, కోట మండలం పరిధిలో 23 పనులకు రూ.2.44 కోట్లు, వాకాడు మండలం పరిధిలో 31 పనులకు 2కోట్ల 12లక్షల రూపాయలు, చిట్టమూరు మండలం పరిధిలో 62 పనులకు రూ.5.68 కోట్లు మంజూరు చేశారన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గ పరిధిలో ఒక్క సాగు నీటి వనరుని కూడా అభివృద్ధి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలోనే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, నిమ్మల రామానాయుడుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



# వాజపేయి ప్రతిభ పురస్కారాలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో డిఆర్డబ్ల్యు కళాశాలలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి ప్రతిభ పురస్కారాలు అందజేశారు. బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా యువ వమోర్చా ఆధ్వర్యంలో విద్యార్థులలో నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు జిల్లా పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోటా సునీల్ కుమార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ముందుకు నడిపిన మాజీ ప్రధాని వాజపేయి పేరు మీద ఇలాంటివి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బీజేవైఎం తిరుపతి జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు యువత నరేంద్ర మోడీ ఆశయాలతో దేశ అభివృద్ధిలో పాల్గొనాలన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధికారప్రతినిధి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు. పురస్కారాలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు సోమశేఖర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి తేజ భరత్, బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్, బిజెపి జిల్లా కార్యదర్శి బిందు రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు కోటేశ్వరరావు, బిజెపి గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పురుషోత్తమ రెడ్డి, గూడూరు పట్టణ అధ్యక్షులు బిజెపి దయాకర్ బీజేవైఎం, బీజేపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# శివరాత్రి ఏర్పాట్లు డీఎస్పీ పరిశీలన

**చిట్టమూరు మేజర్ న్యూస్:** మండలంలోని యాకసిరి తిప్పపై కొలువైన గౌరీ సమేత భూపతేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఏర్పాట్లను గూడూరు డిఎస్పి గీతా కుమారి సోమవారం పరిశీలించారు. పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తుల అవసరాల దృష్ట్యా మెరుగైన వసతులు ఏర్పాటుకు ఆలయ కమిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆలయ ఆవరణంలో కలియ తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, వాహనాలు రాకపోకలకు అవాంతరాలు లేకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ఎస్సై చిన్న బలరామయ్యకు ఆదేశాలు ఇచ్చారు.ముందుగా యాకశిరి తిప్పకు విచ్చేసిన గూడూరు డిఎస్పి గీతా కుమారికి ఆలయ కమిటీ సాదర స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యులు,స్వామి సేవకులు పెల్లేటి వెంకట సుబ్రహ్మణ్యం నాయుడు (అబ్బయ నాయుడు), బసివిరెడ్డి హరికృష్ణ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, వేమసాని శ్రీనివాసులు నాయుడు, మధు సూదన్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి పాల్గొన్నారు.





# ఘనంగా రోటరీ 120వ వార్షికోత్సవ వేడుకలు

## ప్రతిభ ఉపకార వేతనాలు

**గూడూరు మేజర్‌న్యూస్:** రోటరీ ఇంటర్నేషనల్ 120వ వార్షికోత్సవ వేడుకలు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం రోటరీ భవన్‌లో రోటరీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు రోటేరియన్ పాల్‌హారీస్ విగ్రహనికి అంజలి ఘటించి, పుష్పమాలంకృతం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు దొడ్ల రుక్మిణమ్మ ప్రతిభ స్కాలర్షిప్ అందచేశారు. సైబరాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షులు చదలవాడ మురళీధర్ దాతృత్వంతో చిలమాన్‌చేను ఉన్నత పాఠశాలకు రెండు కంప్యూటర్లు బహుకరించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు రోటేరియన్ బివి శ్రీధర రెడ్డి రోటరీ సభ్యులందరికీ రోటరీ ఇంటర్నేషనల్ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ సభ్యులందరూ సమాయపాలన పాటించి సమావేశాలకు ఎక్కువ శాతం మంది హాజరు కోరారు. పిడిజీ బి.సురేంద్ర ప్రసంగిస్తూ, రోటరీ క్లబ్‌లో మహిళల సభ్యత్వం పెరిగేలా చూడాలని, రోటరీ సభ్యత్వం వలన లీడర్ షిప్ క్వాలిటీస్ అభివృద్ధి చెందుతాయన్నారు. పిడిజీ మునిగిరీష్, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ బి.దశరథరామి రెడ్డి పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ వాసు గౌడ్, రోటరీ క్లబ్ వెస్ట్ అధ్యక్షుడు నాగులు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రసంగించారు. డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణి దంపతులు రోటరీ ఇంటర్నేషనల్ వార్షికోత్సవ సందర్భంగా కేక్‌కట్ చేసి వేడుకలు చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో రోటరీ జాయింట్ కార్యదర్శి రాంప్రసాద్, రోటేరియన్స్, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# కస్తూర్బాలో మహిళా ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం

– వారి విధులు వారు సక్రమంగా చేసుకోమని చెప్పడం తప్ప.. ఎటువంటి వేధింపులకు పాల్పడలేదు
– బెదిరింపు చర్యలు అంటున్న ప్రిన్సిపాల్ విజయలక్ష్మి..



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గం, గుడుపల్లె మండలం గుండ్లసాగరం గ్రామానికి చెందిన కల్పన ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కుప్పం పుర పాలక సంఘం పరమ సముద్రంలోని కస్తూర్బా (కేజీ బీవీ) పాఠశాలలో స్కిల్ ట్రైనర్ గా ఉద్యోగం చేస్తున్నారు. అయితే తన విధి నిర్వహణలో సక్రమంగా ఉన్న, ప్రిన్సిపల్ తనను అవమానపరుస్తూ మాట్లాడుతున్నారని, దాంతో మనస్తాపానికి చెంది ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు ఆమె తెలిపారు. శనివారం సాయంత్రం ఆమె కుప్పంలోని ఆమె ఉంటున్న ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఆమెను స్థానికులు గమనించి కుప్పంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చేర్చారు. ప్రస్తుతం చికిత్స తీసుకుంటూ కోలుకుంటున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి వేధింపుల కారణంగానే చనిపోవాలని నిర్ణయించుకున్నట్లు బాధితురాలు కల్పన ఆరోపించారు.



**ఉద్యోగ ధర్మాన్ని పాటిచాను..**
**– కేజీబీవీ ప్రిన్సిపల్ విజయలక్ష్మి**

ఈ విషయం పై కేజీబీవీ ప్రిన్సిపల్ విజయలక్ష్మి నీ సూర్య దినపత్రిక కి వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో సక్రమంగా ఉండాలని హెచ్చరించిన మాట వాస్తవమేనని..స్కిల్ ట్రైనర్ గా విధులు నిర్వహిస్తున్న తను తోటి ఉద్యోగులతో, విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించేవారని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ ఈ విషయం పై విద్యార్థుల నుండి, విద్యార్థులు తల్లి తండ్రులు నుండి, ఉద్యోగుల నుండి అనేకమార్లు తనకు ఫిర్యాదు అందిందని తెలిపారు. ప్రిన్సిపాల్ గా అందుకనే తన పని మాత్రమే తాను చూసుకోవాలని, వేరొకరి పనులలో కలుగ చేసుకోవద్దని సున్నితంగా తెలిపామన్నారు. విధి నిర్వహణలో సక్రమంగా ఉండాలన్నందుకు..ఇలా బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. అయితే ఎవరి విధులు వారు సక్రమంగా చేసుకోమని చెప్పడం తప్ప తాను కల్పన పై ఎటువంటి వేధింపు లకు పాల్పడలేదని చెప్పారు. ఈ విషయాలన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. తను ఏ తప్పు చేయలేదని అన్నారు. అధికారుల సలహాలు సూచనల మేరకు చర్యలు తీసుకోబడుతుందని, ఉన్నతాధికారుల నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని ఆమె తెలిపారు.

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన జరగాలి

– అర్జీలు స్వీకరిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో అందే ఫిర్యాదులు, వినతులపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా నగర ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. పలు ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల విషయమై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ – 3, రెవెన్యూ – 2, పబ్లిక్ హెల్త్ –1 చొప్పున మొత్తం ఆరు వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## విభిన్న ప్రతిభావంతునికి కలెక్టర్ బ్యాటరీ కం ఎలక్ట్రికల్ వీల్ చైర్ పంపిణీ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** విభిన్న ప్రతిభావంతునికి బ్యాటరీ కం ఎలక్ట్రికల్ వీల్ చైర్ ను పంపిణీ చేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా కలెక్టరేట్ నందు వలమల వెంకటేశ్వర్, కొండల్లో ఆధారం గ్రామం, కెవిబి పురం మండలం, సత్యవేడు నియోజకవర్గ వాస్తవ్యుడైన విభిన్న ప్రతిభావంతునికి అధునాతన వీల్ చైర్‌ను కలెక్టర్ అందచేశారు. తాను విభిన్న ప్రతిభావంతుడని తనకు వీల్ చైర్ సాయం చేయమని ముఖ్యమంత్రి వారి పర్యటనలో కోరిన నేపథ్యంలో సీఎం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ వారి ద్వారా చెన్నై నుండి సుమారు 60 వేల రూపాయల విలువ గల అత్యాధునిక బ్యాటరీ కం వీల్ చైర్ ను తెప్పించి సోమవారం సదరు విభిన్న ప్రతిభావంతునికి అందచేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదరు వ్యక్తి తన అమితమైన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తనకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, సహాయ సంచాలకులు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ శ్రీనివాస్ తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మహా కుంభాభిషేకానికి మున్సిపల్ కమిషనర్‌కు ఆహ్వానం

**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక పురపాలక సంఘ కమిషనర్ రమణారెడ్డికి మహా కుంభాభిషేకానికి రావాలని గంగవరం మండలం శివాజీ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తిరుమలేష్ ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. మార్చ్ ఒకటి రెండు తేదీలలో జరిగే పలమనేరు పాతపేటలోని శ్రీ కనకదుర్గాదేవి మహా కుంభాభిషేక పూజ కార్యక్రమానికి ఆహ్వానించారు. అందుకు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తప్పకుండా హాజరవుతానని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బి ఆర్ సి కుమార్, శ్యామ్, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రుణమేళా



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పురపాలక సంఘ కార్యాలయం నందుబీసీ, కాపు సంక్షేమ అభివృద్ధి సంస్థల ద్వారా పురపాలక సంఘం పరిధిలో గల బీసీ ఆర్యవైశ్య కాపు కార్పొరేషన్ల ద్వారా పలమనేరు పురపాలక సంఘం లోని నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాల మంజూరు కొరకు బీసీ కార్పొరేషన్ వారి సూచనల మేరకు 24వ తేదీ దరఖాస్తుదారులకు సంబంధిత బ్యాంకుల వారిచే ఇంటర్వ్యూలో వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 714 దరఖాస్తులకు గాను518 ఇంటర్వ్యూలకు హాజరైనారు. ఇందులో వివిధ బ్యాంకులకు దరఖాస్తుదారులు సమర్పించిన అర్జీలు ఆంధ్రాబ్యాంక్ 18 ఐడిబిఐ బ్యాంక్ 51, కార్పొరేషన్ బ్యాంక్ 9, సప్తగిరి గ్రామీణ బ్యాంకు వన్ టు 139, ఇండియన్ బ్యాంక్ 116, స్టేట్ బ్యాంక్ 258 వన్ టూ త్రీ బ్యాంకులవారికి సంబంధిత పత్రాలు సమర్పించడం జరిగింది. ఇందులో 73 మందిని సెలెక్ట్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మెప్మా బాబా తెలిపారు. మాట్లాడుతూ.... ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి వోలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జీడి నెల్లూరులో సామాజిక పెన్షన్ పంపిణీకి కలెక్టర్ స్థల పరిశీలన

**పాలసముద్రం, మేజర్‌న్యూస్:** మార్చి 1 న రాష్ట్ర ముఖ్యమంత్రి జీడీ నెల్లూరు నియోజకవర్గంలో అందించనున్న సామాజిక ఫంక్షన్‌కు సంబంధించి ముఖ్యమంత్రి పర్యటన సభ స్థలాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు, ఈ మేరకు' టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు జీడి నెల్లూరు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ స్వామిదాసు, యాదవ సాధికార సమితి జిల్లా ప్రెసిడెంట్ శ్రీధర్ యాదవ్, ముఖ్యమంత్రి సభా స్థలానికి సంబంధించి ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ చూపించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వివరాలను తదితర గ్రీవెన్స్‌కు సంబంధించి కలెక్టర్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో కృష్ణచంద్ యాదవ్, జ్యోతి యాదవ్ తదితరులు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీవారి పురాతన విగ్రహం ప్రతిష్ఠ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సాక్షాత్తు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి స్నానం ఆచరించి నామాలు ధరించిన నామాల కాలువ గట్టు పైన ఇటీవల లభించిన అతి పురాతన విగ్రహాన్ని సోమవారం మధ్యాహ్నం శుభ సమయంలో నడవలూరు కృష్ణమూర్తి స్వామి పునః ప్రతిష్టించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో అనేకమంది భక్తులు నామాల కాలవలో స్నానం ఆచరించి నామాలు ధరించిన అనంతరం గోవింద నామాల పలుకుతూ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి స్వామి మాట్లాడుతూ సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు నారాయణవనంలో పద్మావతి అమ్మవారిని పరిణయం ఆడి తిరుమలకు వెళ్ళేచ్చు ఈ యొక్క యోగుల కొండపై ఉన్న సిద్ధపరుచులు యోగుల తపసకు మిచ్చి వారికే అభయమిచ్చిన అనంతరం యొక్క కాలువలో స్నానం ఆచరించి నామాలు ధరించారన్నారు. స్వామివారు నామాలు ధరించిన కారణంగా ఈ యొక్క కాలువకు నామాల కాలువగా పేరుగాంచిన స్వామివారు నామాలు ధరించిన అనంతరం ఒక చిన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారని రాజుల కాలంలో ఈ యొక్క స్వామి వారిపై దాడి జరిగినప్పుడు ఈ యొక్క స్వామివారిని



ధ్వంసం చేశారన్నారు. అనంతరం పాదాలపై భాగం గత 20 సంవత్సరాలకు మునుపు ఇదే కాలువ పక్కన బయటపడగా ఆ యొక్క విగ్రహాన్ని నడవలూరులో గ్రామంలో ఉన్న మారేడు చెట్టు కింద ఉంచామన్నారు. ఈ సంవత్సరంలో జరిగిన రథసప్తమికి ముందు మూడు రోజులకు ముందు ఓ రైతు ఈ కాలువ గత పైన ట్రాక్టర్ తో దున్నుతున్నంగా ఈ యొక్క పాదాలు బయటపడ్డాయి అనంతరం ఈ పాదాలను పై భాగాన ఉన్న స్వామి వారికి జత చేయడంతో రెండు సరిపోయాయన్నారు. స్వామివారు ఎక్కడ దొరికారు అక్కడే ప్రతిష్టించాలని పలువురు సూచనల మేరకు ఈరోజు 12:00 పైన శుభలగ్నం యందు భక్తి శ్రద్ధలతో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవ చూపి టిటిడి వారు నామాల కాలవను అధీనంలో ఒక తీసుకొని ఇక్కడ ఆలయమున నిర్మించాలని కోరారు.

## నేడు ప్రభుత్వం తరపున శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు సమర్పణ : ఈఓ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుందని దేవస్థానం ఈఓ టీ బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు 10 లక్షల విరాళం

**తిరుమల, మేజర్ న్యూస్:** హైదరాబాద్ కు చెందిన భక్తుడు శ్రీనివాసులు రెడ్డి టిటిడి ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు 10 లక్షల విరాళాన్ని సోమవారం అందించారు. ఈ మేరకు డిడిని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అందించారు.గతంలో టీటీడీలోని వివిధ పథకాలకు సదరు దాత శ్రీనివాసులు రెడ్డి 30 లక్షలను విరాళంగా అందజేశారు. ఈరోజు ఇచ్చిన 10 లక్షలతో కలిపి మొత్తంగా శ్రీవారికి 40 లక్షలు అందించినట్లు అయింది. విరాళంగా అందించిన దాత శ్రీనివాసులు రెడ్డిని అదనపు ఈవో వెంకయ్య చౌదరి అభినందించారు.



## తిరుపతి జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదు :కలెక్టర్ డా.వెంకటేశ్వర్

### - ప్రజలు చికెన్, గుడ్లను నిరభ్యంతరంగా తినవచ్చు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని, ప్రజలందరూ చికెన్ కోడిగుడ్లను నిరభ్యంతరంగా తినవచ్చునని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా సచివాలయంలో పశుసంవర్ధక శాఖ అధికారి, డిఆర్ఓ నరసింహులు తదితరులతో కలిసి జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధిపై వస్తున్న అపోహలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని, ప్రజలందరూ చికెన్, కోడిగుడ్ల ను నిరభ్యంతరంగా తినవచ్చునని ప్రజలకు సూచించారు. మన మండలాలలో గాని, మన జిల్లాలో గాని బర్డ్ ఫ్లూ లేదని అన్నారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ పై వస్తున్న అపోహల కారణంగా పౌల్ట్రీ రైతులు నష్టపోతున్నారని, దీనిపై ప్రజలలో అవగాహన తీసుకువచ్చేందుకు నేడు బైరాగి పట్టెడ లోని శ్రీ బాబు జగ్జీవన్ రామ్ పార్క్ నందు చికెన్ క్రోడిగుడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ పౌల్ట్రీ బ్రీడర్స్ కో ఆర్డినేషన్ అసోసియేషన్, జిల్లా పౌల్ట్రీ రైతుల సంఘం , జిల్లా పశుసంవర్ధక శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించుకుంటున్నామని అన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ రావడంతో అక్కడ జిల్లాలోని ప్రజలు చికెన్ కోడిగుడ్లు తినడానికి భయపడడం జరిగిందనీ, మన జిల్లాలో ఎటువంటి బర్డ్ ఫ్లూ లేదని, నేడు సోమవారం ప్రజలలో దీనిపై అవగాహన పెంచేందుకు బైరాగి పట్టెడలోని జగ్జీవన్ రామ్ పార్కు నందు చికెన్ అండ్ ఎగ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నిరభ్యంతరంగా చికెన్ కోడిగుడ్లు తినవచ్చునని అన్నారు.

## డాక్టర్ సి ఆర్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి : ఎం వి శ్రీధర్ రెడ్డి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రముఖ సాహితీవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ చిత్తూరు కట్టమంచి రామలింగారెడ్డి 75వ వర్ధంతిని చిత్తూరు నగరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో డాక్టర్ సిఆర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎంవి శ్రీధర్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక బీవీ రెడ్డి కాలనీలోని సిఆర్ రెడ్డి సమాధికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కలెక్టర్ బంగ్లాకు ఎదురుగా ఉన్న డాక్టర్ సిఆర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంవి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యావేత్త, పండితుడు, వక్త, హేతువాది, సంఘసంస్కర్త, రచయిత, ఆదర్శవాది రాజనీతిజ్ఞుడుగా రామలింగారెడ్డి పేరు గడిచారని ప్రశంసించారు. చిత్తూరు నగరం కట్టమంచికి చెందిన సిఆర్ రెడ్డి ఆంధ్రభాషా రంజనిలో చురుకైన పాత్ర వహించారని పేర్కొన్నారు. 1926 తో పాటు 1936 వ సంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పనిచేశారని గుర్తు చేశారు. ఆజన్మాంతం బ్రహ్మాచారిగానే కొనసాగిన సిఆర్ రెడ్డి రచించిన ' ముసలమ్మ మరణం 'పద్య కావ్యం ప్రపంచ ప్రఖ్యాత గాంచిందన్నారు. సిఆర్ రెడ్డి 1951లో మరణించిన ఆయన రచించిన కావ్యాలు, రచనలు, గ్రంధాలు ఇప్పటికీ చిరస్థాయిగా కొనసాగుతుండడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిఆర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు, పలువురు కవులు, రచయితలు, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులను మార్చి 5 నాటికి పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేసి ఈ మార్చి 5 నాటికి పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, ఎలాంటి అలసత్వం సహించేది లేదని జూమ్ మీటింగ్ ద్వారా డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుండి పంచాయతీ రాజ్, డ్వామా అధికారులతో పల్లె పండుగలో భాగంగా మంజూరైన అభివృద్ధి పనుల పురోగతి పై వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన గ్రామ అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు పనులు, అనిమల్ షెడ్స్ పై పురోగతి చూపాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్ష్యం మేరకు ఇంజనీరింగ్ పనులు, సి సి రోడ్ల నిర్మాణం, అనిమల్ షెడ్స్ తదితర పనులను వేగవంతం చేయాలని అన్నారు. అధిక మండలాలు లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయని పురోగతి చూయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ ఈఈ, డిఈ లు, ఏఈ లు, ఎంపిడిఓలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## పిఈటి శ్రీలత పై పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు

### - పిఈటి శ్రీలత విద్యార్థులతో చేతిలో కాళ్లో నొక్కలని బలాత్కారం

**వి.కోట, మేజర్ న్యూస్:** వి.కోట పిఈటి శ్రీలత పై విద్యార్థిని తల్లిదండ్రులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే వి,కోట పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన గుణ, మీనా కుమార్తె షర్మిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నది.తోటి విద్యార్థులు నా కుమార్తె వాష్ రూమ్ కి వెళ్ళినప్పుడు బలాత్కారంగా రెండు చేతులు పట్టుకుని కర్పూరం కుడి చేతిలో పెట్టి నిప్పు పెట్టి చేయని కాల్చివేశారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతుండగా అదే పాఠశాలలో పనిచేస్తున్న పీఈటి శ్రీలత చెప్పలేని పదజాలంతో దూషించు,నీ అంతు చూస్తామని బెదిరించి, నీ గురించి అంతా నాకు తెలుసు అని వార్నింగ్ ఇచ్చింది.నా కుమార్తెతో అప్పుడప్పుడు పిఈటి శ్రీలత చేతిలో కాళ్లో నొక్కలని మసాజ్ చేపించుకునేదన్నారు.శ్రీలతపై కలెక్టర్, డి.ఇ.ఓ,ఆర్.జై.డి అధికారులు చర్యలు వెంటనే తీసుకోవాలని నాకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నది.



## లోక కళ్యాణార్థం శివపార్వతుల కళ్యాణం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీ ఎస్ వెంకటరత్నం సూచనల మేరకు రామచంద్రపురం మండలం పారకాల్వ లోని శ్రీ రాజ రాజేశ్వరి హరి హర బ్రహ్మ దేవాలయం నందు పరిసర రాస్ మహిళా సంఘ సభ్యులతో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా, హరిహరనామ స్మరణతో, వేద పండితుల మంత్రాలతో, భక్తి పారవశ్యంతో , ఉపవాసంతో పూజా కార్యక్రమాన్ని 400 మంది మహిళలతో నిర్వహించి ఉసిరి దీపాలను వెలిగించి తమ శక్తిని ముక్తిని ఆధ్యాత్మికంగా శివనామస్మరణతో ఘనంగా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వి నాగరాజు గారు మాట్లాడుతూ మహిళలందరూ లోకం కోసం మహాశివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం చేయడం మంచిదని వేదాలు ,మహాభారతం, రామాయణం, శాస్త్రాలు, ఉపనిషత్తులను అనుసరించి కళ్యాణంలో ఉండే వివిధ క్రతువులను మహిళలకు వివరిస్తూ పూజించడం సాంప్రదాయాలను గౌరవించడం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలపై అవగాహన కల్పించడం కోసం



మహిళలకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లింగ వివక్షత లేకుండా పిల్లలను బాగా చదివించాలని భవిష్యత్తులో వారు కుటుంబానికి ఇటు సమాజానికి ఉపయోగపడే విధంగా తల్లిదండ్రులు వారిని తీర్చిదిద్దాలన్నారు.అనంతరం చేతి కర్రలు, దుప్పట్లు, బియ్యం, వినికిడి పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. పూజలో పాల్గొన్న మహిళలకు పూజానంతరం కంకణాలు, ప్రసాదాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి హరి హర బృందం,నాగేశ్వర్, వాణి, మునిరాజ, సువర్ణరేఖ, లావణ్యతో పాటు కుప్పమ్మ, అమృత వాణి తదితర మహిళలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వెయ్యి మందితో బందోబస్తు : తిరుపతి ఎస్పీ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1000 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ వి. హర్షవర్ధన రాజు ఐపీఎస్ తెలిపారు.ఎప్పుడు లేని విధంగా ప్రణాళిక బద్ధంగా కట్టుదిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాం చేసేమని తెలిపారు. బ్రహ్మోత్సవాలు ఇప్పటికి మూడు రోజులు ప్రశాంతంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. మార్చి 6 వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయిమహా శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26, 27,28, రోజుల్లో భక్తులు విశేషంగా రానున్నారు. అందుకు తగ్గట్టుగా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాం. బాల్య వివాహాలు నిర్మూలించేందుకు ప్రత్యేకంగా టీములు ఏర్పాటు చేశాం. ఏదైనా ఘటన జరిగినప్పుడు భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్లోని ఏర్పాటు చేశాం. భక్తులు కూడా పోలీసులకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. పోలీసులు సూచించిన విధంగా భక్తులు నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఏర్పాటు చేసిన అన్ని క్యూలైన్ లను పూర్తి స్థాయిలో పరిశీలించాందేవాదాయ శాఖ అధికారులతో పోలీసులు సమన్వయం చేసుకుంటూ భక్తులకు ప్రశాంతంగా దర్శిని చేసుకునే విధంగా అన్ని చర్యలు తీసుకున్నాం ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం.ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా పెడితే వెంటనే ట్రాఫిక్ సమస్య పరిష్కరించే విధంగా డ్రోన్ కెమెరాలతో చర్యలు తీసుకుంటాం. కార్యక్రమంలో బీ హేమంత్ ట్రైన్ ఐపీఎస్, కె. రవి మనోహరాచారి అదనపు ఎస్పీ పరిపాలన, భాను ప్రకాష్ రెడ్డి ఆర్డిఓ , బాపి రెడ్డి ఈవో, శ్రీ.నరసింహమూర్తి డి.ఎస్.పి, సిఐలు గోపి 1 టౌన్, వెంకటేశ్వర్లు 2 టౌన్, తిమ్మయ్య బి.యన్.కండ్రిగ ఎస్సైలు. సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామదేవత పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కూచివాడ హరిజన వాడ గ్రామ సమీపంలో గ్రామదేవత పోలేరమ్మ శిలా ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల మంత్రోర్ఛణల నడుమ పోలేరమ్మ శిలా ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఇక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ప్రజలు భారీగా తరలివచ్చారు. 41 రోజుల పాటు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అనంతరం మహాకుంభాభిషేక వేడుకలను నిర్వహించనున్నట్లు తెలియజేశారు. భక్తులు లందరు ఈ పూజా వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కూచివాడ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శివపార్వతుల పంచలోహ విగ్రహాలు వితరణ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కమ్మ కండ్రిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి ఆలయమునకు కమ్మ కండ్రిగ గ్రామానికి చెందిన పోలంపల్లి మునికాంత గిరిబాబు శివ పార్వతి ఉత్సవ పంచలోహ విగ్రహాలను వితరణగా ఆలయ ధర్మకర్త బట్టే చాణిక్య ప్రతాప్‌కు అందజేశారు. రెండు అడుగుల శివపార్వతుల ఉత్సవ పంచలోహ విగ్రహాలను పోలంపల్లి మునికాంత గిరిబాబు కుటుంబ సభ్యులు తేజస్విని, పూర్ణ చందు, గిరిబాబు తల్లి ఈశ్వరమ్మలు కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసి విగ్రహాలను ధర్మకర్తకు అందజేశారు. అదేవిధంగా చిగురువాడ గ్రామానికి చెందిన ఎర్రం శెట్టి ప్రియాంక తేజస్ కుమార్ కుటుంబ సభ్యులచే నక్షత్ర హారతి, కుంభహారతిలను ఆలయమునకు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బట్టే చాణక్య ప్రతాప్, రిపుంజయ, రోహిత్ కుమార్,నాగార్జున,చూడమని,శశికుమార్ లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సాధించాలి



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ప్రజల నుంచి వచ్చే గ్రీవెన్స్ ప్రతి అర్జీని తక్షణమే పరిష్కరించాలని తాసిల్దార్ నాగరాజు అన్నారు. కార్వేటినగరం మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రతి సోమవారం వచ్చే అర్జీని తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి డిటి త్యాగరాజు ఏవో హేమలత, వెలుగు ఏ పి ఎం కవిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షించిన రైతులు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పిఎం కిసాన్ 19వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వెదురుకుప్పం వ్యవసాయాధికారిని వనిత కొమరగుంట రైతు సేవ కేంద్రంలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి రైతులను ఉద్దేశించి మాట్లాడిన విషయాలను రైతులు ఆలకించారు. బీహార్ లోని భాగల్పూర్‌లో పిఎం కిసాన్ నిధులను ప్రధానమంత్రి విడుదల చేశారు. అన్నదాతల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పలు సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రధానమంత్రి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమ వారం మూడవ తిరునాళ్ళు వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా దూర్జటి కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భక్తి రంజని, నృత్య ప్రదర్శనలు, సంగీత విభవరి అహుతులను అలరించాయి. శ్రీకాళహస్తికి చెందిన సిద్దయ్య భక్తిరంజని,తిరుపూరు గోదా నరసింహారావు భక్తిరంజని, శ్రీకాళహస్తి జి. లక్ష్మీ సంధ్య భరతనాట్యం నృత్యప్రదర్శన, హైదరాబాదు, మయూరి డ్యాన్స్ అకాడమీ వారిచే నృత్యప్రదర్శన, సికింద్రాబాద్ జయప్రద రామమూర్తి, ఫిమేల్ ఫ్లూట్ మ్యూజిక్ లు అలరించాయి.కళాకారులకు ఆలయ అధికారులు సత్కరించి మెమెంటో లు అందజేశారు.

## సీత రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న చల్లా రామచంద్రారెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చంద్రమోకులపల్లి పంచాయతీలో సీత సమ్మేత రామచంద్రస్వామి, లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠమహోత్సవ కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు టిడిపి నియోజక వర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని గ్రామస్తుల నుండి అర్జీలను స్వీకరించి అర్జీలను పరిశీలించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గంగాధర్, రాంబాబు, హరి, మహీంద్రా, కోలాటం వెంకటరమణ, భీంగనపల్లి మాజీ సర్పంచ్ రమణ, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిజిఆర్‌ఎస్‌కు వచ్చిన ఫిర్యాదుకు గంటలో పరిష్కారం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ ఫిర్యాదుకు చిత్తూరు అర్బన్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి ఒక గంటలో పరిష్కారం చేశారు. సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎనిమిది ఫిర్యాదులు వచ్చాయని, అందులో ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన గీత తమ కుమారునికి కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వవలసిందిగా అభ్యర్థించగా వీఆర్వో ద్వారా సమగ్ర విచారణ చేపించి సత్వరమే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఫిర్యాదుదారులకు అందజేయడం జరిగిందని ఎమ్మార్వో తెలియజేశారు.



## 28లోపు ప్రభుత్వ పింఛనుదారుల జీవన ధ్రువపత్రాలు సమర్పించాలి

**- జిల్లా ఖజానా శాఖాధికారి రామచంద్ర**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం పింఛనుదారులు ప్రతి సంవత్సరం అందించే జీవన ధ్రువపత్రం 2025 కు సంబంధించి ఫిబ్రవరి 28 లోపు సమర్పించాలని జిల్లా ఖజానా శాఖాధికారి ఎం. రామచంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.చిత్తూరు జిల్లాకు సంబంధించి మొత్తము 13,863 మంది పింఛనుదారులకు గాను 10,793 మంది మాత్రమే పింఛను జీవన ధ్రువపత్రం సమర్పించి ఉన్నారని, మిగిలిన 2,890 మంది పింఛనుదారులు ఇంకను పింఛను జీవన ధ్రువపత్రం సంబంధిత ఖజానా కార్యాలయంలో సమర్పించవలసియున్నదన్నారు. ధ్రువపత్రము సమర్పించని పింఛనుదారులు వెంటనే ఆన్లైన్ ద్వారా సంబంధిత ఖజానా కార్యాలయమునకు సమర్పించవలసి ఉంటుందని, లేకపోతే మార్చి నెలకు సంబంధిచిన పింఛను మంజూరులో జాప్యం జరగుతుందని ఈ విషయాన్ని గమనించాలని జిల్లా ఖజానా శాఖాధికారి ఈ ప్రకటనలో తెలిపారు.

## సుషమ్న క్రియా యోగ ధ్యానం ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** దివ్య బాబాజీ సుషమ్న క్రియా యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 26వ తారీఖు బుధ వారం సాయంత్రం తిరుపతి తారకరామా స్టేడియం ఎస్ వి యూనివర్సిటీ గ్రౌండ్ నందు ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువులు శ్రీశ్రీ ఆత్మానందమయ అమ్మవారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా సుషమ్న క్రియా మహా ధ్యానం ఉచిత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శృతి కీర్తి, లావణ్య, శిరీష సోమవారం విలేకరులకు తెలిపారు. యోగ ధ్యానం నందు క్రియ యోగ సాధనకు సంబంధించిన అనేక సూక్ష్మాలను ఈ కార్యక్రమంలో తెలియజేస్తారని, ఒత్తిడిని తట్టుకోగల శక్తి, నైపుణ్యం మానసిక ప్రశాంతతను కలుగజేసే చాలా ప్రభావవంతమైన ప్రక్రియ సుషమ్న క్రియ యోగధ్యానం అని తెలిపారు. కార్యక్రమంలో లింగ బిల్వార్చన సుస్వర్య భక్తి సంగీత, నృత్య కార్యక్రమాలు, మహా లింగోద్భవ ధ్యానం, రుద్రాక్ష వితరణ చేస్తారన్నారు. ఇందులో ప్రవేశం పూర్తిగా ఉచితం అని తెలియజేశారు.

## ఐదు మండలాల్లో పాఠశాలల పునర్వి భజన



**నగరి, మేజర్‌న్యూస్:** పాఠశాల విద్యాశాఖ 117 జీవోకు ప్రత్యామ్నాయంగా పాఠశాలల పునర్వి భజన ప్రక్రియలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరి నియోజకవర్గ 5 మండలాలు ప్రకటించారు. నగరి, పుత్తూరు, వడమాలపేట, నింద్ర, విజయపురం మండలాలు. మండల విద్యాశాఖ అధికారులు, పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాను ప్రకాష్‌ని కలిసి విద్యాశాఖ ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాథమిక కసరత్తు గురించి, ప్రభుత్వ మార్గదర్శకాల గురించి వివరించారు. ఎమ్మెలే వీటి అన్నింటిని సావధానంగా పరిశీలించి తగు మార్పులు చేర్పులు చేయవలసిన ఆవశ్యకత గురించి తెలిపారు. అలాగే ఈ ప్రక్రియలో భాగంగా గ్రామస్థాయిలో అందరి అభిప్రాయాలు తీసుకొని వాటిని పరిశీలించమని తెలిపారు. మరొక్కసారి అన్ని కూలంకుషంగా, చర్చించిన పిదప ముందుకు వెళ్ళవలసినదిగా తెలియజేశారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో విద్యా సంబంధించిన అభివృద్ధి గురించి చర్చించారు. రాబోవు మార్చిలో జరిగే పదవ తరగతి విద్యార్థులకు చక్కటి తర్ఫీదు నిచ్చి మంచి ఫలితాలు రాబట్టవలసినదిగా ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, తెలియజేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, బి .తిరుమల రాజు, బాల సుబ్రహ్మణ్యం, శ్రీదేవి, నమశివాయ, హరి ప్రసాద్ వర్మ, పద్మావతి, తులసి రామ్ పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ క్లైంలు మంజూరు చేయాలి

**పాకాల, మేజర్‌న్యూస్:** భావన నిర్మాణ కార్మికుల ముఖ్యుల సమావేశం పాకాల సిఐటియు భవనంలో సోమవారం మండల కన్వీనర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భావన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి, ముని రాజా పాల్గొని ప్రసంగిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా భావన నిర్మాణ కార్మికుల క్లైములు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే కార్మిక శాఖ అధికారులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు, భవన నిర్మాణ కార్మికులు కేసు ఆచారి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్‌పై అపోహలు వద్దు... నిర్భయంగా తినవచ్చు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** బర్డ్ ఫ్లూ అనేది వదంతులు మాత్రమే, చికెను నిర్భయంగా తినవచ్చని పశువర్ధ శాఖ అధికారులు, డాక్టర్లు అన్నారు. సోమవారం తిరుపతిలోనే బాబు జగజ్జీవన రామ్ పార్క్ నందు చికెను కోడిగుడ్లు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన చికెన్ ఎగ్ మేళాలో రుచి చూడడానికి జనాలు ఎగబడ్డారు.




## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోండి

**: ఏడీఏ రమేష్ రెడ్డి**



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** రైతులు ప్రతి ఒక్కరూ విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని శ్రీకాళహస్తి డివిజను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రమేష్ రెడ్డి సూచించారు. తొట్టంబేడు మండల పరిధిలో చియ్యవరం, పెద్దకనపర్తి, కాసరంలో గల ర్కెతు సేవా కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించారు. అక్కడ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ఎలా జరుగుతోందో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతి రైతుకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ప్రతి ర్కెతు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ ఫోన్ తీసుకుని రైతు సేవాకేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్ లో విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా పొందాలన్నారు. తొట్టంబేడు మండలంలో 5,751 మంది ర్కెతులు పీఎం కిసాన్ లబ్దిదారులు ఉండగా... ఇప్పటివరకు 2,100 మంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకున్నారు. ఈ నెల 28 వ తేదీ లోగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి టి. సూర్య ప్రకాష్ రెడ్డి, తొట్టంబేడు మండల వ్యవసాయాధికారి నాగోలు సురేంద్ర రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## దేవస్థానంకు టీ షర్ట్‌లు, మెడిసిన్స్ విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానంకు సుమారు 5 లక్షల రూపాయలు విలువ అయిన మెడిసిన్స్, టీ షర్ట్ లను సాగర్ సిమెంట్ యాజమాన్యం తరఫున. నాయుడుపేటకు చెందిన డీలర్స్ రమేష్ సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయ ఈవో సమక్షంలో దాతలు టీ షర్ట్‌లు మెడిసిన్స్ దేవస్థానం అధికారులకు అందజేశారు. శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి సేవలో తరించే శ్రీపాద కూలీలకు, నిరంతర సేవకుల కోసం 300 టీషర్టు పంచే లను, మహాశివరాత్రికి విచ్చేసి భక్తుల కోసం అవసరమైన వివిధ రకాల మందులను సాగర్ సిమెంట్ అధినేతల తరఫున నాయుడుపేటకు చెందిన డీలర్స్ రమేష్, సురేష్ లు అందజేశారు. ఆలయం ఈఓ కార్యాలయం వద్ద టీ షర్టు మందులను ఈవో బాపిరెడ్డి సమక్షంలో ఆలయ అధికారులకు అందజేశారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీపాద కూలీలకు టీ షర్టు పంచలు భక్తులకు అవసరమైన మెడిసిన్స్ ను డీలర్స్ రమేష్ సురేష్ యాజమాన్యం నుంచి అందజేస్తున్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు తమ వంతు సహాయంగా ముందుకు వస్తున్న దాతలు రమేష్ సురేష్‌లను ఆలయ ఈవో బాపిరెడ్డి అభినందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## బిసిఎన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి ని పురస్కరించుకొని గుడుపల్లి మండలంలోని మల్లప్ప కొండపై జరగనున్న మహా శివరాత్రి వేడుకలకు కుప్పంలో బి.సి.ఎన్ విద్యాసంస్థల అధినేత బి.సి.నాగరాజు వారి కుటుంబ సభ్యులు తమ బి.సి.ఎన్.చరిట్టబల్ ట్రస్ట్ ద్వారా 70 వేల రూపాయల విలువగల అన్నదాన నిత్యావసర వస్తువులను సోమవారం నాడు దేవస్థానం వారికి అందించారు.ఈ కార్యక్రమంలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్ మరియు ప్రిన్సిపల్ సుధాకరబాబు, లయన్స్ క్లబ్ అడ్వైసర్ డా. ఎ.మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన మూడు రాష్ట్రాల భక్తులు మళ్ళప్ప కొండ పై వెలసిన మల్లప్ప స్వామి వారిని దర్శించుకుంటారని, వారికి అక్కడ అన్ని వసతులు కల్పించాలనే ఉద్దేశంతో తమ బి.సి.ఎన్ చారటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం తరుపున లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్**: బీసీ కార్పొరేషన్ మరియు ఇతర కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థులకు పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం శంకరాయలపేట సప్తగిరి గ్రామీణ బ్యాంకు, పుంగనూరు స్టేట్ బ్యాంక్ పరిధిలోని వారికి, మధ్యాహ్నం కల్లుపల్లి ఇండియన్ బ్యాంక్ పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ మేనేజర్ భవాని, కల్లుపల్లి ఇండియన్ బ్యాంక్ నుండి మేనేజర్ పురుషోత్తం, శంకరాయలపేట సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ తిరుమలయ్య ఇంటర్వ్యూలు నిర్వహించారు. కల్లుపల్లి ఇండియన్ బ్యాంకు పరిధిలో 42 మంది, శంకర్రాయలపేట సప్తగిరి గ్రామీణ బ్యాంకు పరిధిలో 99 మంది, పుంగనూరు స్టేట్ బ్యాంక్ పరిధిలో 76 మంది మొత్తం 217 మంది అభ్యర్థులు సోమవారం జరిగిన ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడా సామర్థ్యం పెంపొందించుకోవాలి



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చిన్నతనం నుండే విద్యతోపాటు క్రీడా సామర్థ్యం పెంపొందించుకోవాలని మండలం విద్యాశాఖ అధికారులు విజయ కుమార్ మనోజ్ కుమార్ కోరారు. స్థానిక శ్రీ లక్ష్మీనర సింహ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన క్యాంపస్లో స్పోర్ట్స్ మీట్ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ సచిన్ టెండూల్కర్ హుస్సేన్ బోల్టులు పెద్ద చదువులు చదవకపోయినా క్రికెట్ పరుగు పందెంలో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదిగారన్నారు మానసిక వినోదం ఉల్లాసం ఉత్సాహం శారీరక పటిమ క్రీడల ద్వారా వృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు మండల విద్యాశాఖ అధికారులకు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి ఘనస్వాగతం పలికారు అనంతరం కబడ్డీ క్రికెట్ పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎన్ విద్యా సంస్థల డైరెక్టర్లు ఏ దిలీప్ కుమార్, వెంకటేష్ ధనంజయ రెడ్డి పురుషోత్తం రమణ, కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్ మహేశ్వర రాజు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమున ఏవో నరేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ



**పాలసముద్రం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు సక్రమంగా మెనూ ప్రకారం అందించాలని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు సోమవారం మండలంలోని నరసింహాపురం పంచాయతీ, ఆముదాల పంచాయితీ ప్రాథమిక పాఠశాలలో భోజనాన్ని రుచి చూసి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం సక్రమంగా నిర్వహించాలని నిత్యం ఉపాధ్యాయ లు పర్యవేషించాలని సూచించారు ' పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక సారవ సుపాలన్నారు అనంతరం పాఠశాల రికార్డులను విద్యార్థులు చదువు సామర్థ్యాలను పరిశీలించారు, కార్యక్రమంలో ఎంఈఓ గిరిజ సర్పంచి అమరావతి రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ.59.31 లక్షలు ఆదాయం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ 59,31, 902లు ఆదాయంగా సమకూరినట్లు ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు సోమవారం కొండపై 44 రోజులకు గాను నిర్వహించిన హుండీ లెక్కింపులో నగదు తో పాటు 51 గ్రాముల బంగారం 540 గ్రాముల వెండి ఆదాయంగా సమకరిందన్నారు అదేవిధంగా విదేశీ కరెన్సీ సైతం భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## తమపై దాడి చేసిన గ్రామ మాజీ వలంటీర్ కుటుంబ సభ్యులపై చర్య తీసుకోండి

### – జిల్లా కలెక్టర్‌కు బాధిత కుటుంబ సభ్యుల వినతి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ భూమిని ఆక్రమించడాన్ని ప్రశ్నించిన తమపై దాడి చేసి గాయపరిచిన గ్రామ మాజీ వాలంటీర్ సరిత, ఆమె భర్త, రామకృష్ణారెడ్డితో పాటు, వారి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకొని, తమకు రక్షణ కల్పించాలని కోరుతూ వెదురుకుప్పం మండలం మాకంబాపురంకు చెందిన బాధితులు ప్రహ్లాదరెడ్డి, చెంగల్ పందు రెడ్డి, వారి కుటుంబ సభ్యులు తదితరులు సోమవారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మీడియాతో మాట్లాడుతూ మాకంబాపురం లోని మాజీ వాలంటీర్ సరిత, ఆమె భర్త రామకృష్ణారెడ్డి గ్రామ శివారు లోని చౌటుచెరువుకు ఆనుకొని సర్వే నంబర్ 177 – 3 కు సంబంధించిన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని సరిత, ఆమె కుటుంబ సభ్యులు ఆక్రమించుకుని, తమ పొలాలకు దారి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై గతంలో కలెక్టర్, ఆర్డీవోలకు తామ చేసిన ఫిర్యాదు మేరకు ఆర్టీవో అందించి సంబంధిత ప్రభుత్వ భూమిని పరిశీలించి ఆక్రమణలను అడ్డుకోవడంతో పాటు, తమ పొలాలకు దారి సౌకర్యం కల్పించాలని తెలిపారు. అయితే రెండేళ్ల అనంతరం తిరిగి సరిత, ఆమె భర్త రామకృష్ణారెడ్డి ఈనెల 22వ తేదీన తమ పొలంలో కోళ్ల ఫారం నిర్మిస్తున్న ప్రహ్లాదరెడ్డిపై మారణాయుధాలతో తీవ్రంగా గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి కబ్జాను ప్రశ్నిస్తున్న తమను అంతమొందించేందుకే దాడికి పాల్పడ్డారని తెలిపారు. దాడి విషయాన్ని అదే రోజు సాయంత్రం ఫిర్యాదు చేసినా వెదురుకుప్పం మండల పోలీసులు పట్టించుకోలేదని వాపోయారు. పట్టించుకోకపోగా తమపై దాడి చేసి గాయపరిచిన వారు ఇచ్చిన ఫిర్యాదును మాత్రం వెదురుకుప్పం పోలీసులు స్వీకరించారన్నారు. అదే విధంగా సరిత సమీప బంధువైన ఆర్మీ జవాన్ జగదీశ్వరరెడ్డి తనకు భారత ఆర్మీ ఇచ్చిన తుపాకిలోని తూటాలనులను ఫోటో తీసి తమ వాట్సాప్ నంబర్లకు పంపుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. తమకు వ్యవసాయం తప్ప వేరే వృత్తి తెలియదని, ఈ క్రమంలో తమ పొలాలకు దారి లేకుండా అడ్డుకుంటున్న సరిత, ఆమె కుటుంబ సభ్యులైన రామకృష్ణారెడ్డి, మార్కొండ రెడ్డి, ఆదిలక్ష్మి, జమున తదితరులపై చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, వారి బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారా స్పోర్ట్స్ క్రీడాకారులకు వీల్ చైర్‌లు పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: సోమవారం జిల్లా సచివాలయము లోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ విభిన్న ప్రతిభా



వంతులైన కవిత, అయ్యన్నార్,గణేష్ రాష్ట్ర క్రీడాకారులకు వీల్ చైర్లను అందజేశారు. వివరాల్లోకెళ్తే పారా స్పోర్ట్స్ స్టేట్ లెవెల్ అసోసియేషన్ వారు నిర్వహించిన పోటీలలో బహుమతులు సాధించిన దివ్యాంగులకు ఈనెల 22న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెసి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులు వీల్ చైర్లు అందజేయాలని కలెక్టర్‌ను కోరగా వీల్ చైర్‌లను అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారి నిధుల నుండి కొనుగోలు చేసిన వీల్ చైర్ లను సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ చేతుల మీదుగా విభిన్న ప్రతిభావంతులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పారా స్పోర్ట్స్అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ భవాని నగర్‌లో మందుబాబుల ఆగడాలను నిరోధించాలి : తహసిల్దార్



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ సమీపంలోని భవాని నగర్ నందు మందుబాబుల ఆగడాలను నిరోధించాలని ఎక్సైజ్ అధికారులకు తహసిల్దార్ హనుమంతు సూచించారు. అక్రమ మద్యం విక్రయించే మహిళలను బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ పోలీసులతో ఆయన మాట్లాడుతూ బోయకొండ భవాని నగర్ లో మద్యం సేవించి రోడ్లకు అడ్డంగా వస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఎక్సైజ్ శాఖ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులతోనే మన ఆరోగ్యం



రామచంద్రాపురం, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతులు సాగుతూనే మన ఆరోగ్యంతో పాటు భూమి ఆరోగ్యాన్ని కాపాడటానికి దోహదపడు తుందని ప్రకృతి వ్యవసాయ శాఖ గుంటూరు ప్రధాన కార్యాలయం యంగ్ ఎగ్జిక్యూటివ్ లీడ్ నరేంద్ర అన్నారు. సోమవారం మండలంలోని గంగిరెడ్డిపల్లి కుప్పం బాదురు యూనిట్ల పరిధిలోని పలు గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులతో సాగు చేస్తున్న పలువురు రైతు పొలాలను, ప్రకృతి వ్యవసాయ శాఖ కార్యకర్తలు వారి పొలాలలో సాగు చేయు విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయ సాగుపై ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయ సాగుతో కలిగే ప్రయోజనాలను వివరించాలని చెప్పారు. అలాగే పలు సూచనలు ఇచ్చారు. మండల టీం ఇంచార్జ్ విమల ,ఎన్ ఎఫ్ ఏ ప్రతినిధులు స్వామి కొండయ్య, యూనిట్ ఇన్చార్జిలు, ఐసిఆర్పీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేరడంలో అర్హులైన గిరిజనులకు ఇంటి స్థలాలు కేటాయించాలి



**సత్యవేడు, మేజర్ న్యూస్:** మండలంలోని పేరడం గ్రామంలో నివసిస్తున్న అర్హులైన గిరిజనులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి రమేష్ కోరారు. గిరిజనులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో పలువురు గిరిజనులు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రమేషు మాట్లాడుతూ గిరిజన కుటుంబాలు పలువురు ఇంటి పట్టాల కోసం గత రెండున్నర సంవత్సరాలుగా పోరాడుతున్నట్టు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే ఇంటి పట్టాల కోసం గిరిజనులు రెవెన్యూ అధికారులకు వినతులు సమర్పించిన ప్రయోజనం లేకపోయిందన్నారు. అర్హులైన గిరిజనులకు ఇంటి పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు.దీనిపై సిపిఎం మండల నాయకుడు రమేష్ గిరిజనులతో కలిసి ఇంచార్జ్ ఆర్ఐ సురేష్‌కు వినతిపత్రం సమర్పించారు. అంతకు మునుపు పేరడము గిరిజన కాలనీ నుంచి ప్రారంభమైన పాదయాత్ర సత్యవేడు గాంధీ విగ్రహం మీదుగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు మారెమ్మ,సుశీల, అంకమ్మ పాల్గొన్నారు.

## ఉమా తంగమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** స్కంద పుష్కరిణి వద్ద వెలసిన ఉమా సంగమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద హోమ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూర్ణాహుతి. మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా వారి సమస్యలు పరిష్కరించండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలు సంతృప్తి చెందేలా వారి



సమస్యలను పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. సోమవారం నగరపాలకసంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 10మంది, నేరుగా మరో 28 మంది వచ్చిన వినతులను అందించారు. కేంద్రప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇండ్లను వారికి ఇప్పించాలని మాజీ ఏంపి చింతామోహన్ కోరారు. గొల్లవాని గుంటలో ఇంటింటి చెత్త సేకరణ చేయించాలని, సుందరయ్య నగర్ లో రోడ్లలో గుంతలు పూడ్చాలని, టి.డి.ఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కొరకు డబ్బులు కట్టామని, తిరిగి ఇప్పించాలని, ఎస్.వి.పూర్ హోం వద్ద మురుగునీరు ఇండ్లపైకి వస్తున్నాయి అరికట్టాలని, తిలక్ రోడ్డులో కాలువలో చెత్త పేరుకుపోయింది తొలగించాలని, సుభాష్ నగర్‌లో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని, కోటకొమ్మల వీధిలో ఏర్పాటు చేసుకున్న మెస్‌కు ట్రేడ్ లైసెన్స్ ఇప్పించాలని, ఎమ్మార్ పల్లి, ఉల్లిపట్టెడ వద్ద 50 సంవత్సరాల క్రితం నిర్మించిన కలువ శిథిలావస్థకు చేరుకుందని మరమ్మత్తులు చేయాలని కోరారని తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్, డీసీపీ మహాపాత్ర, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవనశాఖ అధికారి హరికృష్ణ, డీఈలు, ఏసీపీలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.

# మహా శివరాత్రికి లక్ష వాటర్ బాటిల్స్ విరాళం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులకు హైదరాబాద్‌కు చెందిన భరత్ రెడ్డి. అభిషేక్. అరవింద సింగ్ వారి కుటుంబ సభ్యులు తరపున సుమారు ఒక లక్ష త్రాగు నీటి బాటిల్ లను సోమవారం



ఆలయ డోనర్ సెల్ ఇన్‌చార్జ్ రాజశేఖర్, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా హంస యాళి వాహన సేవలు

(మొదటిపేజీ తరువాయి)

మాడ వీధుల్లో భక్తుల శివ నామస్మరణలు చేస్తూ డమకరాలు మోగిస్తూ శంఖారావాలు పట్టిస్తూ వాహన సేవను దర్శించుకుంటూ భక్తులు కర్పూర నీరాజనాలు పట్టి, హరహర మహాదేవ్ అంటూ ప్రణమిల్లారు. హంస ఏ విధంగా పాలు నీరును వేరు చేస్తుందో, అదే విధంగా భక్తులలో చెడు గుణాలను తొలగించి మోక్షమార్గంలో సాగేలా చేస్తారని, హంస వాహన విశిష్టతను పురాణాలు తెలుపుతున్నాయి. భక్తిలు అధికారులు పాల్గొన్నారు.







## అశ్వవాహనంపై
# కల్కి అలంకారంలో పద్మావతి అమ్మవారు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 7గంటలకు అమ్మవారు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. అశ్వం వేగంగా పరిగెత్తే అందమైన జంతువు. అందుకే ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా అభివర్ణిస్తున్నాయి.

పరమాత్ముడైన హరి పట్టపురాణి అలమేలుమంగ అశ్వవాహన సేవను దర్శించిన భక్తులకు కలిదోషాలను తొలగిపోతాయని విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ పార్థసారధి, సూపరింటెండెంట్ పుష్పలత, ఆలయ అర్చకులు ఇతర అదికారులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు సేవా కమిటీ ఏర్పాటు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరుని మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ సోమవారం 20మందితో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సేవా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సోమవారం ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్సవాలకు ముందుగానే ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేస్తారని అందరూ భావించారు. అయితే బోర్డు ఏర్పాటు జరగలేదు. ఈ నేపథ్యంలో దేవాదాయశాఖ బోర్డుకు బదులుగా సేవా కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు దేవస్థానంనకు చేరాయి. సేవా కమిటీలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, డి.లక్ష్మమ్మ, ఎం.రవి, జి.గోపినాథ్ , వి.గుర్రప్ప



శెట్టి, మునిరాజయాదవ్, కె.మల్లీశ్వరమ్మ, యం.జ్యోతి, నెమళ్లూరు సుబ్రహ్మణ్యం, క్రిష్ణవేణి, పోలూరు ప్రమీల, ఎన్ సూరి నాయుడు. ఎం సరస్వతి భర్త ఎం నాగరాజు. కంటా రమేష్ తండ్రి శ్రీనివాసులు. బి ముని లక్ష్మి భర్త మునికృష్ణ. సుబ్రహ్మణ్యం రెడ్డి తండ్రి రామిరెడ్డి. కొట్టే సాయి తండ్రి సుబ్రహ్మణ్యం ఉన్నారు. అనిత భర్త సుధాకర్. ఏ సుమతి భర్త రవీంద్రలు ప్రస్తుతం ఏర్పాటు చేసిన సేవా కమిటీనే పాలక మండలిగా నియమించే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. మొదటి నుంచి ఈ దఫా ట్రస్ట్ బోర్డు చైర్మన్ చెంచయ్య నాయుడు అని టీడీపీ వర్గీయలు చెబుతూ వచ్చారు. బొజ్జల కుటుంబానికి నమ్మకస్తుడుగా ఉన్న చెంచయ్య నాయుడుకే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తాడని అనుకుంటూ వచ్చారు. అందరూ అనుకుంటున్నట్లుగానే ప్రస్తుతం దేవాదాయశాఖ పంపిన సేవా కమిటీలో రంగినేని చెంచయ్య నాయుడు పేరు మొదటిగా ఉండటంపై చర్చ జరుగుతోంది.

# పోలీస్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ డైరీని, క్యాలెండర్‌ను సోమవారం. ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆవిష్కరించారు. డైరీ ఆవిష్కరించిన తరువాత పూర్తిగా పరిశీలించారు. డైరీ డిజైనర్ చాలా బాగుందన్నారు. అంతేకాకుండా డైరీలో పూర్తి సమాచారాన్ని పొందుపరచడం శుభపరిణామమన్నారు. పోలీస్ క్యాలెండర్‌ను పోలీసులకు వన్నితెచ్చివిధంగా ఉందన్నారు. ప్రతి పోలీస్ కుటుంబంతో పాటు ప్రతి పోలీస్ స్టేషన్‌లో క్యాలెండర్ ఉండాలన్నారు. ముఖ్యంగా పోలీసుల యొక్క ప్రవర్తన నియమాలు గురించి కూడా పొందుపరచడమైంది. ముఖ్యంగా సిబ్బంది సంక్షేమం గురించి మెరిట్ అండ్ మెరిటేరియస్ స్కాలర్షిప్ గురించి, పోలీసుల శాలరీ ప్యాకేజ్ గురించి, భద్రత, ఆరోగ్య భద్రత వివరాలు. సిబ్బంది సర్వీసుకు సంబంధించి సీనియారిటీ వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు ఇందులో పొందుపరచడమైంది. జిల్లాలోని ప్రతి కానిస్టేబుల్ కూడా డైరీ అందజేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబి. హేమంత్ ట్రైన్ ఏపీఎస్, కె.రవి మనోహర్ ఆచారి ఎస్పీ శాంతి భద్రతలు, నాగ భూషణరావు అదనపు ఎస్పీ క్రైమ్స్, సురేష్ బాబు ఏవో, పోలీస్ ప్రెసిడెంట్ సోమశేఖర్ రెడ్డి, పోలీస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.





జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# కాంగ్రెస్ పార్టీ నేత పాల్వాయి రాఘవేందర్ రెడ్డికి ఘనస్వాగతం



**శ్రీకాళహస్తి. మేజర్ న్యూస్:** తిరుపతి డిసిసి బాలగురవం బాబు, శ్రీకాళహస్తి కాంగ్రెస్ నేత తలప దామోదర్ రెడ్డిలు వైయస్ షర్మిల రెడ్డి రాజకీయ సలహాదారు పాల్వాయి రాఘవేందర్ రెడ్డి తిరుపతి పర్యటన నిమిత్తం తిరుపతి విమానాశ్రయానికి విచ్చేసిన సందర్భంగా తిరుపతి డిసిసి అధ్యక్షతన దుశ్శాలువాతో పుష్పగుచ్చంతో ఘనస్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, వాళ్లు నాకు తిరుపతి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కలిందర్, కరీముల్లా, దేవదానం, శబరి రెడ్డి, ఎంకే మణి, ప్రేమ్ కుమార్, ఎన్ మురళి, ఫయాజ్, సురేంద్ర రెడ్డి, చెరుకు తోట రాహుల్, నాగమణి, వెంకటేష్, కరీముల్లా, జూమ్లేష, సహోమీర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ సేవలకు తీరని లోటు



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** పుత్తూరు చెందిన విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ సేవలకు తీరంలోని ఎస్టియు ఉపాధ్యాయ వాణి సంపాదకుడు గాజులు నాగేశ్వరావు అన్నారు. బసవరాజు భాస్కరరాజు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నాం. పుత్తూరు ప్రాంతంలో ఉపాధ్యాయ ఉద్య మానికి నాంది పలికిన పోరాట యోధులు.సోదర ఏపీటీఎఫ్ సంఘ నాయకుడుగా ఉపాధ్యాయులకు, విద్యారంగానికి విశేషసేవ లందించారు.. రిటైర్ అయిన తర్వాత కూడా పెన్షనర్స్ సంఘ నాయకుడుగా విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులకు విశేషసేవ లందిస్తూ లిపెన్షనర్స్ భవన నిర్మాతగాలి పేరు తెచ్చుకున్నారు. ఆయన మృతి విద్యారంగానికి, విశ్రాంత ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గానికి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని రాష్ట్ర సంఘ పక్షాన తెలియజేస్తున్నాను.

# చిన్నారుల్లో అభ్యసనా శక్తి పెంపొందించేందుకు జ్ఞానజ్యోతి



చౌడేపల్లి రూరల్ మేజర్న్యూస్: పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా చిన్నారుల్లో ఆ అభ్యసన శక్తి పెంపొందించేందుకు జ్ఞాన జ్యోతి కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎంఈఓ లు కేశవరెడ్డి తిరుమల లు అన్నారు స్థానిక ఉన్నత పాఠశాలలో భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 6 రోజుల శిక్షణ లో భాగంగా ఐదవ రోజున పలు రకాల బొమ్మలు తయారీ పై అవగాహన కల్పించారు ఐసిడిఎస్ విద్యాశాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో నూతన విద్యా విధానాలు బోధనా పద్ధతులపై అవగాహన కల్పించారు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన రమాదేవి ఆర్పీలు వీరకుమార్ మురళి రవీంద్ర సీఆర్పీలు రఘునాథ్ లావణ్య మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జల్లికట్టు పేరుతో పైసలు కోసం ఆరాటం.. ప్రాణాలతో చెలగాటం..!

**కుప్పంలో వ్యాపారంగా మారిన జల్లికట్టు.**

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం మండలం పరిధిలో జల్లికట్టు పేరుతో ఎద్దుల పోటీలు నిర్వహిస్తున్నారు. లక్షలలో నగదు బహుమానాలు అందిస్తామని ఆశ చూపుతూ, వేలల్లో ప్రవేశ రుసుము చెల్లించాలని, పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. లక్షలాది రూపాయల భారీ ప్రైజ్ మనీతో జల్లికట్టు నిర్వహిస్తుండడంతో ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల నుండి జల్లికట్టుకు భారీగా వస్తున్న ఎద్దులు.ఈ పోటీలలో పరుగులు తీస్తున్న ఎద్దులను కట్టడి చేయడానికి యువకులు ప్రయత్నించే సమయంలో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే పలుచోట్ల ఎద్దుల పోటీలలో ప్రమాదాలు చోటు చేసుకున్న వాటి నిర్వహణ మాత్రము కొనసాగుతూనే ఉన్నాయి. ఇది ఇలా ఉండగా ఆదివారం మండల పరిధిలోని మల్లానూరు గ్రామంలో సైతం ఎద్దుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జరిగిన ప్రమాదంలో పలువురు గాయాల పాలైనట్టు స్థానికులు తెలిపారు. అయితే గాయాల పాలైన వారిలో అడవిభూదుగురు గ్రామానికి చెందిన కరుణాకరన్ మృత్యు వాత పడ్డట్టు తమ కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. కరుణాకరన్ మృతితో గ్రామం శోకసంద్రమైంది. ఈ విషయమై స్పందించిన పలువురు గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.జల్లికట్టు నిర్వాహకుల పై చర్యలు తీసుకుంటామని కుప్పం డి.ఎస్.పి పార్థసారథి పేర్కొన్నారు.

# ఇంజనీరింగ్ లో విజయం విజయకేతనం



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** ఆదివారం జేఎన్టీయూ అనంతపురము వారు ప్రకటించిన ఇంజనీరింగ్ మొదటి సెమిస్టరు ఫలితాలలో విజయం ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ విద్యార్థులు మొదటి ప్రయత్నంలోనే అద్భుతమైన ఫలితాలు సాధించి ముందు వరుస లో నిలిచారని విజయం విద్యాసంస్థల అధినేత డా. ఎం. తేజమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు కోర్సులు వారీగా ఏఐ అండ్ డిఎస్పిలో మౌనికశ్రీ 911, దుర్గాశ్రీ 903, హెూసిక 903, మార్కులు సాధించగా సిఎస్ఈ విభాగంలో సాగర్ నరేంద్ర 910, తేజస్వరి 902, మార్కులు సాధించగా, ఈ సి ఈ విభాగంలో జయదేవ్ 874 మార్కులు సాధించి, ఆరంభించిన మొదటి సంవత్సరంలోనే ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి తమ కళాశాలలో పాటించే విద్య ప్రమాణాలు నైపుణ్యత కలిగిన అధ్యాపక బృందం కారణం అని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో విజయం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డా. ఎం. శైలజ మూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.గోపి విద్యార్థులను అభినందించారు.

# రీ సర్వేకు రైతులు సహకరించాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమానికి రైతులు సహకరించాలని వెదురు కుప్పం ఉపతహసిల్దారు కోమల కోరారు. సోమవారం గ్యారంపల్లిలో భూ రీ సర్వే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు సంబంధించిన హద్దులను చూపించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని,110 ఫిర్యాదులు వచ్చినవి. వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార మార్గం చూపవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చును. ఆ ఫిర్యాదులను లిమీకోసం – ప్రజా సమస్య పరిష్కార వేదికలి ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కే రవి మనోహరాచారి శాంతిభద్రతలు , నాగభూషణరావు నేర విభాగం, సాదిక్ ఆలీ ఎస్ బి , సిఐ, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలకు పన్నులు విధించండి

**– కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలకు పన్నులు విధించాలని, చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని 43, 44 వార్డులలో కార్పొరేటర్ నారాయణ, హెల్త్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి పారిశుద్ధ్య పనులను,ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ఖాళీ స్థలాలలో అపరిశుభ్రంగా ఉండటం పట్ల ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సంబంధిత అధికారులు ఆ స్థలాలను పరిశీలించి పన్నులు వేసి పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పలుచోట్ల డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడే ఆగిపోవడం వలన దోమలు పెరిగి ఇబ్బందులు వస్తున్నాయని వెంటనే వాటిని శుభ్రం చేయాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. అలాగే మరమ్మతులకు గురైన డ్రైనేజీ కాలువలను సరి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ మరింత పక్కాగా చేపట్టాలని తెలిపారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రమణ, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య ఉన్నారు.





# ఉత్తమ ఫలితాలు సాధించండి : డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు సూచించారు. వచ్చే నెల 17వ తేదీ నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు శ్రీకాళహస్తి మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షసామాగ్రి పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆయన ఓబులాయపల్లిలో 18మంది, బీవీపురంలో 13మంది, వాంపల్లిలో 25మంది, వేడాంలో 49మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలా లక్ష్యం ఏర్పాటు చేసుకుని పట్టుదలతో చదివితే సులభంగా తాము అనుకున్న గమ్యం చేరుతారన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి ఎంతో కీలకమన్నారు. ఈ విషయం గుర్తెరిగి విద్యార్థులు బాగా చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరుకున్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరం అన్నారు. క్రమశిక్షణ గల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోటేశ్వరబాబు కోరుకున్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమం చేస్తున్నట్లు కోటేశ్వరబాబు ఈ సందర్భంగా చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. సోమవారంతో శ్రీకాళహస్తి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థులందరికీ విద్యాసామగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులాయపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాధిక్ భాష, బీవీపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ కుమార్, వాంపల్లి ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రాజు, వేడాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీపీ చలం పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు నిరసన



**పలమనేరు మేజర్న్యూస్:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం పలమనేరు పురపాలక కార్యాలయం వద్దపారిశుద్ధ్య కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.రామచంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు యస్. నాగరాజులు మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా పురపాలక, నగరపాలకలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 17 వ తేదీ నుండి మార్చి 6వ తేదీ వరకు వివిధ రూపాల్లో దశలవారీగా కార్యక్రమం రూపొందించినట్లు నాయకులు తెలిపారు. ఇందులో భాగంగానే సోమవారం సాయంత్రం పలమనేరు పురపాలక కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పలమనేరు సిపిఐ కన్వీనర్ చెన్నకేశవులు పలమనేరు ఏఐటీయూసీ నాయకులు బుర్ర మంజునాథ్ బాబుతో పాటు యూనియన్ నాయకులు భూపాలు,మహేష్, సుమన్ కుమార్, వాసు,హెచ్ బాబు, వెంకటరమణ, ఆనంద రెడ్డప్ప, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.